

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు స్వాగతం పలుకుతున్న శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణరాజు



రాహుల్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన వేదిక

మహిళాభివృద్ధికి మైలురాయి

- తిరుపతి వేదికగా నేడు, రేపు జాతీయ మహిళా సాధికార సదస్సు
- లోక్‌సభ స్పీకరు, సీఎం, గవర్నర్ సహా పలువురు ప్రముఖుల రాక
- తరలివస్తున్న పార్లమెంటు, అసెంబ్లీల మహిళా కమిటీల సభ్యులు
- రాష్ట్ర ప్రభుత్వ ఆతిథ్యం.. ప్రతిష్ఠాత్మకంగా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు

తిరుపతి, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలకు ఎన్నింటికో వేదికగా నిలిచిన తిరుపతి తాజాగా కీలకమైన తొలి జాతీయ మహిళా సాధికార సదస్సుకు వేదికగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించే క్రమంలో మహిళాభివృద్ధికి దోహదం చేసే అంశాలపై ఈ సదస్సులో చర్చించి కీలక తీర్మానాలు చేయనున్నారు. తిరుపతి వేదికగా నేటి నుంచి రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సుకు లోక్‌సభ స్పీకరు, రాజ్యసభ ఉపాధ్యక్షుడు, ఏపీ సీఎం, గవర్నర్, అసెంబ్లీ స్పీకరు, మండలి ఛైర్మన్, పలువురు మంత్రులు సహా పలువురు ప్రముఖులు హాజరవుతున్నారు. అలాగే దేశవ్యాప్తంగా పార్లమెంటు, శాసనసభల మహిళా కమిటీల సభ్యులు సదస్సుకు తరలివస్తున్నారు. దేశంలో మహిళాభివృద్ధికి మైలురాయి కాదగిన ఈ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం ఆతిధ్యమిస్తోంది. దీంతో జిల్లా యంత్రాంగం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అంతే స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. రెండు రోజుల సదస్సుకు సంబంధించి పది రోజులకు పైగా యంత్రాంగం శ్రమించి ముందస్తు ఏర్పాట్లకు దిగింది. 200 మందికి పైగా ప్రతినిధులు హాజరవుతున్న కారణంగా వారందరికీ విడివిడిగా బస, వాహన సదుపాయాలు ఏర్పాటు చేసింది. దీనికోసం తిరుపతిలోని ఉన్నత స్థాయి హోటళ్ళలో గదులు బుక్ చేసింది. వాహనాలను కూడా సమకూర్చింది. ప్రతి ప్రతినిధికీ వెంట వుండి అవసరమైన వసతులు, సౌకర్యాలూ కల్పించేందుకు లైజన్ ఆఫీసర్లను నియమించింది. వారిపై పర్యవేక్షణకు నోడల్ ఆఫీసర్లను నియమించింది. సదస్సుకు వేదికగా తిరుచానూరు బైపాస్ రోడ్డులోని రాహుల్ కన్వెన్షన్ సెంటర్‌ను ఎంపిక చేసి ఏర్పాట్లు పూర్తి చేసింది. సదస్సుకు హాజరయ్యే ప్రతినిధులకు తిరుమల, శ్రీకాళహస్తి ఆలయాల్లో దర్శనాలకు సైతం ఏర్పాట్లు చేపట్టింది. తొలిరోజు సాయంత్రం సదస్సు ముగిశాక చంద్రగిరి కోట ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తోంది.తొలిరోజు సదస్సు ప్రారంభోత్సవంలో లోక్‌సభ స్పీకరు, రాజ్యసభ వైస్ ఛైర్మన్లతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా హాజరు కానున్నారు. ఆతిధ్యం ఇస్తున్న కారణంగా ఏపీ అసెంబ్లీ స్పీకరు చింతకాయల అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకరు రఘురామకృష్ణంరాజు, మండలి ఛైర్మన్ మోసేన్ రాజు, అసెంబ్లీ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా ఇంఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తదితరులు సదస్సు నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. తొలిరోజు సీఎం చంద్రబాబు హాజరై ప్రతినిధులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మధ్యాహ్నం విందు భోజనాలు ఏర్పాటు చేస్తుండగా రెండవ రోజు ముగింపు సందర్భంగా ప్రభుత్వం తరఫున గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రతినిధులకు విందు భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. మహిళలకు రాజకీయాల్లోనే కాకుండా అభివృద్ధి పరంగా ఇతర పార్టీలతో పోలిస్తే టీడీపీయే తొలినుంచీ ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు తిరుపతి వేదికగా తొలి జాతీయ మహిళా సాధికార సదస్సుకు ఆతిథ్యమిచ్చేందుకు చొరవ చూపినట్టు సమాచారం. మొత్తానికి తిరుపతిలో రెండు రోజుల సదస్సు కారణంగా అటు ప్రముఖుల రాకపోకలు, ఇటు భద్రతా ఏర్పాట్లతో నగరంలో హడావిడి బాగా పెరిగింది.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న పార్లమెంటు మహిళా సాధికారత ఛైర్‌పర్సన్ పురంధేశ్వరి

సదస్సు జరిగేదిలా.. : ఆదివారం ఉదయం 10గంటలకు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా చేరుకుంటారు. శాసనసభ స్పీకర్లు, ప్రతినిధులతో గ్రూప్ ఫొటో దిగుతారు. 10.45గంటలకు లోక్‌సభ స్పీకర్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తారు. 10.50 సదస్సు ప్రారంభమవుతుంది. 11 గంటలకు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రముఖులను సత్కరిస్తారు. అనంతరం రాష్ట్ర మహిళలు, శిశు, వికలాంగులు, వృద్ధులు సంక్షేమశాఖ ఛైర్‌పర్సన్ గౌరు చరితారెడ్డి ప్రసంగిస్తారు. పార్లమెంటు మహిళా సాధికారత ఛైర్‌పర్సన్ పురంధేశ్వరి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాజ్యసభ డిప్యూటీ ఛైర్‌పర్సన్ హరివంశ్, సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రసంగిస్తారు. శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ధన్యవాదాలు తెలియజేస్తారు. 12.30 గంటలకు సీఎం ఆతిథ్య విందు ఇస్తారు. మధ్యాహ్నం 1.30 నుంచి సదస్సు ఇతివృత్తంపై చర్చిస్తారు. 4.20గంటలకు తీర్మాన ఆమోదంతో తొలిరోజు సదస్సు ముగియనుంది. రాత్రి 7.30 గంటలకు చంద్రగిరికోటలో శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అతిథులకు చంద్రగిరి కోటలో విందు ఇస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

రెండో రోజు ఇలా.... : సోమవారం ఉదయం సదస్సు ప్రతినిధులు తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. పది గంటలకు రాహుల్ కన్వెన్షన్ హాలులో రెండో రోజు సదస్సు ప్రారంభమవుతుంది. గవర్నర్ అబ్దుల్‌నజీర్, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణసింగ్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర మహిళా, శిశు, వికలాంగులు, వృద్ధులు సంక్షేమ శాఖ ఛైర్‌పర్సన్ గౌరచరితా రెడ్డి, పార్లమెంటు మహిళా సాధికారత ఛైర్‌పర్సన్ పురంధేశ్వరి ప్రసంగించనున్నారు. అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ధన్యవాదాల తీర్మానం చేస్తారు. 12.30 గంటలకు గవర్నర్ అతిథులకు ఆత్మీయ విందు ఇవ్వనున్నారు.



తరలివస్తున్న ప్రతినిధులు

ప్రముఖుల సందర్శన

రాహుల్ కన్వెన్షన్ సెంటర్‌లో సదస్సు ఏర్పాట్లను శనివారం ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే పులివర్తి నాని, సీఎం కార్యక్రమాల కోఆర్డినేటర్ వెంకటేష్, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధనరాజు, నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య, పలువురు టీడీపీ నేతలు పరిశీలించారు. సదస్సుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు.

సీఎం పర్యటన ఇలా...

తిరుపతి(కలెక్టరేట్), సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): సీఎం నారా చంద్రబాబునాయుడు ఒకరోజు పర్యటన నిమిత్తం ఆదివారం జిల్లాకు రానున్నారు. ఉదయం 7.30 గంటలకు అమరావతి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి 9 గంటలకు తిరుచానూరు సమీపంలోని తాజ్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన తిరుపతి డీబీఆర్ ఆస్పత్రి రోడ్డులోని శ్రీకన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుని విట్ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు విశ్వనాథం మనవరాలు కాదంబరి వివాహానికి హాజరవుతారు. 10 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి తిరుచానూరు వద్ద రాహుల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే జాతీయ మహిళా సాధికారత సదస్సులో పాల్గొంటారు. 10.20 గంటలకు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు స్వాగతం పలుకుతారు. అనంతరం ఉమెన్స్ ఎంపవర్‌మెంట్ డెలిగేట్స్ ఏర్పాటు చేసిన ప్రదర్శనను సందర్శించి, గ్రూప్ ఫొటో దిగుతారు. 10.30 నుంచి ఒంటి గంట వరకు జాతీయ మహిళా సాధికారత కాన్ఫరెన్సులో పాల్గొంటారు. డెలిగేట్స్‌కు మధ్యాహ్నం ఆతిథ్యం ఇవ్వనున్నారు. 2.05 గంటలకు తాజ్ హోటల్ వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్‌లో విజయవాడకు బయలుదేరి వెళతారు.

10గంటలకు రానున్న గవర్నర్

గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉదయం 10గంటలకు తిరుపతి విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి నేరుగా తిరుపతి శ్రీకన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో జరిగే విట్ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు విశ్వనాథన్ మనవరాలు కాదంబరి వివాహ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం హోటల్ గ్రాండ్‌రిడ్జ్‌కు చేరుకుని బస చేస్తారు. సోమవారం రాహుల్ కన్వెన్షన్‌లో జరిగే జాతీయ మహిళ సాధికారత సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారు. శ్రీవారిని దర్శించుకోనున్నారు.


చంద్రగిరి కోట సందర్శనకు..

నేడు మధ్యాహ్నం వరకే అనుమతి

తిరుపతి(కలెక్టరేట్), సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): చంద్రగిరి కోట సందర్శనకు పర్యాటకులకు ఆదివారం మధ్యాహ్నం 2గంటల వరకు మాత్రమే అనుమతిస్తున్నట్లు డీఆర్వో నరసింహులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి కేంద్రంగా ఆది, సోమవారాలు జాతీయ మహిళా సాధికారత సదస్సు నిర్వహించనున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం డెలిగేట్స్ చంద్రగిరి లైటింగ్ షోను వీక్షించనున్నారు. అక్కడే వారికి విందు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో భద్రతా కారణాల రీత్యా ఈ మేరకు ఆంక్షలు విధించినట్లు డీఆర్వో వివరించారు. సోమవారం నుంచి యథాతథంగా పర్యాటకులు కోటను సందర్శించుకోవచ్చని పేర్కొన్నారు.







చంద్రగిరి

జాతీయ లోక్ అదాలత్‌లో 94 కేసుల పరిష్కారం



లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి పూర్ణిమాదేవి

పాకాల, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): పాకాల కోర్టు ఆవరణలో శనివారం జూనియర్ సివిల్ జడ్జి పి.పూర్ణిమదేవి అధ్యక్షతన లోక్ అదాలత్ జరిగింది. క్రిమినల్, సివిల్, ఎస్టీసీ కేసులు మొత్తం 94 పరిష్కరించారు. రూ.37.82 లక్షలకు సంబంధించిన వివాదాలు పరిష్కారమయ్యాయి. కార్యక్రమంలో లోక్‌అదాలత్ సభ్యుడు జెఎం.గౌరీశంకరరాజు, న్యాయవాదులు జి.గురుస్వామినాయుడు, బి.చిన్నరెడ్డప్పనాయుడు,చంద్రమోహన్, ఎస్ఎస్ఎం సలీం, ప్రవీణ్‌ప్రకాష్, సునీల్, పోలీసు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

రిమ్స్ విద్యార్థుల విజయకేతనం



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ప్రకాష్‌రెడ్డి

తిరుపతిరూరల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎస్వీయూ విడుదల చేసిన ఎంసీఏ, ఎంబీఏ మొదటిసెమిస్టర్ ఫలితాల్లో బైరాగిపట్టెడలోని రాయలసీమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని సంస్థ ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంసీఏలో పి.సరస్వతి 8.95జీపీఏతో టాపర్‌గా నిలవగా...పావని 8.65, లహరి 8.56, పల్లవి 8.54, యామిని 8.50 జీపీఏ మార్కులు సాధించారన్నారు. ఎంబీఏలో ఎన్.పావని 7.84తో టాపర్‌గా నిలవగా..ఆర్.హేమలత 7.45, జయపాల్, పల్లవి 7.28జీపీఏ మార్కులతో రాణించారన్నారు. టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేసి అభినందించారు. చైర్మన్ వై.కొండారెడ్డి, సెక్రటరీ వై.ఆనందరెడ్డి, డైరెక్టర్ వై.విజయ్‌రెడ్డి, హెచ్‌వోడీలు డాక్టర్ పి.నిరంజన్‌రెడ్డి, పి.మధుర పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో భక్తులకు భద్రత

తిరుపతి(నేరవిభాగం), సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుపతి రైల్వే శాఖ భక్తులకు అవసరమైన భద్రత కల్పించనున్నట్లు ఆ శాఖ డీఎస్పీ హర్షిత చెప్పారు. శనివారం తిరుపతి రైల్వేస్టేషన్‌లో అధికారులు, ఆటో యూనియన్ నాయకులు, వెండర్లు, ఇతర కార్మికులతో సమావేశమై పలు సూచనలు చేశారు.

మహేష్‌కు సైకం అభినందన



తిరుపతి రూరల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి):సివిల్ సప్లైస్ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ సైకం జయచంద్రారెడ్డిని తాతయ్యగుంట చైర్మన్‌గా నియమితులైన మహేష్‌యాదవ్ శనివారం కలిశారు. పుష్పగుచ్ఛంతో ఆయన్ను అభినందించారు.

మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పాలక మండలి నియామకం



చంద్రశేఖర్‌రెడ్డి

చంద్రగిరి, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పాలక మండలి సభ్యులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. మొక్కల చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్.వెంకటముని, ఎం.గోపినాథ్, మునిరత్నమ్మ, కె.దుర్గా, పి.పాపమ్మ, ఎం.గోపాల్‌రెడ్డి, భారతి, ఎం.యోగానందం, బీవీ.స్వప్న సభ్యులుగా, పద్మావతి ఎక్స్ అఫీషియో సభ్యురాలిగా నియమితులయ్యారు. చంద్రశేఖర్ రెడ్డి పేరును చైర్మన్ అభ్యర్థిగా ఇదివరకే ఎమ్మెల్యే నాని ప్రకటించారు. వీరు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్ర మంత్రికి సాదర వీడ్కోలు

తిరుపతి(కలెక్టరేట్), సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): రెండు రోజుల పర్యటన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం తిరుగు ప్రయాణమయ్యారు. పద్మావతి అతిథి గృహంలో కలెక్టర్ వెంకటేశ్వర్ వీడ్కోలు పలికారు.

జానపద కళలను ప్రోత్సహించాలి



కళాకారులతో మోహన్, శ్రీనివాసులురెడ్డి, సదాశివం, రంగస్థలి ప్రతినిధులు

తిరుపతి(కల్చరల్), సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): జానపద కళలను ప్రోత్సహించాలని మాజీ ఎమ్మెల్యే మోహన్ అన్నారు. మహతి ఆడిటోరియంలో రాయలసీమ రంగస్థలి నృత్య కళోత్సవాల్లో భాగంగా శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రాచీన కళలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు నిదర్శనంగా పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, ఎస్వీడబ్ల్యు కళాశాల మాజీ ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మిలు ప్రసంగించారు. అనంతరం లక్ష్మీశివశంకర్, పి.శైలజారెడ్డిలకు నాట్య విద్వన్మణి అవార్డును ప్రదానం చేశారు. నీలిత, స్నేహలత, వార్తిక, హరిప్రియ, జుహితా, దేదీప్య, వాణిమహితలకు చైల్డ్ అవార్డులను అందజేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరాయంగా సాగిన జానపద, భరతనాట్య ప్రదర్శనలు అలరించాయి. రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, కార్యదర్శి కేఎన్.రాజా, సుబ్రహ్మణ్యంరెడ్డి, చెంగారెడ్డి, ఎ.రాజశేఖర్, ఎ.సుబ్రహ్మణ్యం, సిద్ధేంద్రశర్మ తదితరులు పాల్గొన్నారు.

'ఉగ్గుపాల నుండే..' పుస్తకావిష్కరణ

తిరుపతి(కల్చరల్), సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రముఖ కవి పేరూరు బాలసుబ్రమణ్యం రచించిన 'ఉగ్గుపాల నుండే..' పుస్తకావిష్కరణ జరిగింది. కార్యక్రమంలో ప్రముఖ కవులు, రచయితలు పుట్టా పెంచులదాసు, తిరువాయిపాటి రాజగోపాల్, ఆచార్య వీసీవెంకటేశ్వర్లు, సాకం నాగరాజు, గంగవరం శ్రీదేవి, టెంకాయల దామోదరం, మన్నవ గంగాధర ప్రసాద్, పల్లిపట్టు నాగరాజు, అంకమ నాయుడు, యువశ్రీ మురళీ, డాక్టర్ నెమిలేటి కిట్టన్న, నాగార్జున, వాకా ప్రసాద్, నడ్డి నారాయణ, తోట వెంకటేశ్వర్లు, మస్తానమ్మ, మల్లేశ్వరరావు, బాలాజీ, వడివేలు, ఉషారాణి పాల్గొన్నారు.

వైసీపీ నేతల నిరసన

తిరుపతి(జీవకోన), సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం మంగినపూడిలో వెనుకబడిన కులానికి చెందిన డాక్టర్ గిరిపై జనసేన శ్రేణుల దాడి అమానుషమంటూ వైసీపీ శ్రేణులు తిరుపతిలోని పూలే విగ్రహం వద్ద శనివారం నిరసన చేపట్టారు. వైసీపీ నగర అధ్యక్షులు మల్లం రవిచంద్రారెడ్డి, అజయ్‌కుమార్, పుల్లయ్య, వెంకటేష్, రవికుమార్, గీతయాదవ్, వాసుదేవ యాదవ్, అమరనాథరెడ్డి, చంద్రయ్య, బ్రహ్మానందరెడ్డి, మధుబాల తదితరులు పాల్గొన్నారు.

మాల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మాల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయనున్నట్టు మాల గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విజయానంద్, రామకృష్ణ పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా మాల ఉద్యోగుల ఆత్మీయ సమావేశం ఎస్వీయూలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ భవనంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నప్రసాద్, ఉపాధ్యక్షులు ఆరవింద్, సహాయ కార్యదర్శి శ్రీనివాస్, సలహాదారు శంకరయ్య, రిటైర్డు జడ్జి గుర్రప్ప, రిటైర్డు జేడీ విజయ్‌కుమార్, ప్రొఫెసర్ బాలాజీ, తలారి మహేష్, డాక్టర్ కృష్ణమూర్తి, దుర్గేష్, సత్యనారాయణ, ఎస్వీయూ ఇంజినీరింగ్ ఏఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా కృష్ణమూర్తి, కార్యదర్శిగా బాబు, కోశాధికారిగా దుర్గేష్, ప్రధాన కార్యదర్శిగా రాఘవులు, ఉపాధ్యక్షుడిగా రామచంద్ర, కార్యవర్గ సభ్యులుగా మనోహర్, పెంచలయ్య, ఈశ్వర్, అర్చన, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విశ్వం విద్యాసంస్థలకు భారతీయ శిక్షణ రత్న అవార్డు



భారతీయ శిక్షణ రత్న జాతీయస్థాయి అవార్డును అందుకుంటున్న విశ్వచందన్‌రెడ్డి

తిరుపతి(విద్య), సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): సైనిక్, నవోదయ పోటీ పరీక్షల శిక్షణ ఇచ్చే విశ్వం విద్యాసంస్థ బెస్ట్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ది ఇయర్-2025ను గెలుచుకుంది. ఎనలిప్స్ సంస్థ ప్రదానం చేసే ప్రతిష్ఠాత్మక భారతీయ శిక్షణ రత్న-2025 అవార్డును సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సంతోష్‌హెగ్డే, ప్రముఖ విద్యావేత్త రంజన రజోరవర్మల చేతుల మీదుగా బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో విశ్వం విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్.విశ్వచందన్‌రెడ్డి అందుకున్నారు.

సాహిత్యంలో అనువాదానికి ప్రాధాన్యం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): సాహిత్యరంగంలో అనువాదానికి గొప్ప ప్రాధాన్యం ఉందని ప్రముఖ రచయిత, అనువాదకులు జిల్లేళ్ల బాలాజీ పేర్కొన్నారు. శనివారం పద్మావతి డిగ్రీ కాలేజీలో 'అనువాదం-ఆవశ్యకత' అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రెండు భాషలు తెలిసి ఉంటే ఎవరైనా అనువాదం చేయవచ్చన్నారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ కృష్ణవేణి, అధ్యాపకులు కస్తూరి, శోభ, అన్నమ్మ, వెంకటలక్ష్మి, మాధవి, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.





తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానం కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన 19వ వార్డు జనసేన అధ్యక్షుడు జానకిరామిరెడ్డి సతీమణి పచ్చగారి విమలను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

అల్లాడి మోహన్‌కు అవార్డు

తిరుపతి(వైద్యం), (ఆంధ్రజ్యోతి): స్విమ్స్ మాజీ డీన్, మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ అల్లాడి మోహన్ శనివారం కడపలో జరిగిన అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా వార్షిక సమావేశంలో రాష్ట్ర చాప్టర్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకున్నారు.



గరుడ వారధిపై రోడ్డు ప్రమాదం

● డిగ్రీ విద్యార్థి మృతి

తిరుపతి(నేరవిభాగం), సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): గరుడ వారధిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థి మృతి చెందాడు. ఈస్ట్ సీఐ శ్రీనివాసులు కథనం మేరకు ఓటేరుకు చెందిన చక్రధర్, వేదాంతపురంకు చెందిన వేదాంత్‌లు ద్విచక్ర వాహనంపై మామిడి కాయల మండీ వైపు వెళుతున్నారు. ఆ సమయంలో లక్ష్మీపురం సర్కిల్ వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి పక్కనే వున్న డివైడర్‌ను ఢీకొంది. దీంతో చక్రధర్(19) అక్కడికక్కడే మృతి చెందాడు. వేదాంత్‌కు తలపై తీవ్ర గాయాలయ్యాయి. ఇతడిని ఆసుపత్రిలో చేర్పించి పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆడపిల్లల శాతం తగ్గుదల ఆందోళనకరం

తిరుపతి(ఆటోనగర్), (ఆంధ్రజ్యోతి): ఆడపిల్లల పుట్టుక శాతం తగ్గుదల ఆందోళనకరమని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.జయంతి, డాక్టర్ పి.సాయిలక్ష్మి అన్నారు. తిరుపతిలోని సుందరయ్య భవనం వద్ద శనివారం ఆడపిల్లలను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, సమానత్వాన్ని సాధిద్దాం అంటూ నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ జిల్లాలో ఆడపిల్లల శాతం తగ్గిపోతున్న అంశాన్ని రెండ్రోజులపాటు జరగనున్న మహిళా పార్లమెంటు సమావేశాల్లో చర్చించాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు రాధ, చందన, చిట్టి, లక్ష్మీదేవి, సుజాతమ్మ, రాధమ్మ, సుశీలమ్మ, రమాదేవి, పద్మమ్మ తదతితరులు పాల్గొన్నారు.

రజకుల నిరసన

తిరుపతి(కల్చరల్), సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): తాతయ్యగుంట గంగమ్మ ఆలయం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. కమిటీలో అవకాశం కల్పించకపోవడాన్ని వ్యతిరేకిస్తూ దుత్తలు తలపై పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.





లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు స్వాగతం పలుతుకున్న తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్‌సీ మునికృష్ణ తదితరులు

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

తిరుపతి(క్రీడలు), సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి బాక్సింగ్ క్రీడా పోటీలకు 56మంది బాలబాలికలు ఎంపికయ్యారు. శనివారం తిరుచానూరు జడ్పీహెచ్‌స్కూల్లో అండర్ 14, 17, 19 జిల్లా స్థాయి పోటీలు జరిగాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మూడు విభాగాల్లో 160మంది ప్రాతినిథ్యం వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన బాలురు 29మంది, బాలికలు 27మందిని ఎంపిక చేశారు. డీఈవో కె.వి.ఎన్.కుమార్, హెచ్‌ఎం ఎం.మురళి, స్కూల్‌గేమ్స్ కార్యదర్శులు కిషోర్‌కుమార్, భార్గవి తదితరులు క్రీడాకారులను అభినందించారు.

అన్నప్రసాదం ట్రస్టుకు రూ.44 లక్షల విరాళం

తిరుమల, సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి): టీటీడీ అన్నప్రసాదం ట్రస్టుకు శనివారం రూ.44 లక్షలు విరాళంగా అందింది. నవంబరు 9న తన పుట్టిన రోజు సందర్భంగా వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ఒకరోజు వితరణకు అయ్యే ఖర్చు రూ.44 లక్షలను తమిళనాడు రాష్ట్ర మంత్రి కేఎన్ నెహ్రూ అందజేశారు. విరాళం డీడీని దాత ప్రతినిధి సురేష్ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు అందజేశారు.

కోటలో ఏర్పాట్ల పరిశీలన



సూచనలిస్తున్న ఎమ్మెల్యే నాని, అధికారులు

తిరుపతి/చంద్రగిరి, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): చంద్రగిరి కోటలో 14న జాతీయ మహిళా సాధికారిత సదస్సు అతిథులకు విందు ఇవ్వనున్న క్రమంలో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే నాని, అధికారులతో కలిసి శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. టూరిజం అధికారులతో మాట్లాడారు. అన్ని హంగులతో సిద్ధం చేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, మ్యూజిక్ లైట్ అండ్ సౌండ్ ఏర్పాట్లు చేయాలన్నారు. చంద్రగిరి జాతీయ రహదారి నుంచి కోట వరకు రోడ్డును పరిశుభ్రం చేశారు. జాతీయ మహిళా సాధికారత సదస్సు ఏర్పాట్లను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య శనివారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేశామన్నారు.



ఓంబిర్లాతో మాట్లాడుతున్న రఘురామ కృష్ణమరాజు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి

తిరుమలలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శనివారం తిరుమలకు చేరుకున్నారు. శ్రీకృష్ణ అతిథిగృహం వద్ద టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. ఆదివారం ఉదయం ఆయన శ్రీవారిని దర్శించుకోనున్నారు. ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కొద్దిసేపు లోక్‌సభ స్పీకర్‌తో ముచ్చటించారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి



తిరుమలేశుడిని భక్తులు ప్రశాంతంగా దర్శిస్తున్నారు

● మంత్రి సవిత

తిరుమల, సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి): తిరుమలలో భక్తులు ఎంతో ప్రశాంతంగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారని మంత్రి సవిత అన్నారు. తిరుమల శ్రీవారిని శనివారం ఉదయం ఆమె దర్శించుకున్నారు. వేదపండితులు ఆశీర్వచనం చేయగా అధికారులు లడ్డూప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో అందిస్తున్న అన్నప్రసాదాలు, వసతి, దర్శనాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు శ్రీవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్టు చెప్పారు.

సర్వదర్శనానికి 14 గంటలు



తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 14 గంటల సమయం పడుతోంది. శనివారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలో 9 షెడ్లు సర్వదర్శన భక్తులతో నిండిపోయి క్యూలైన్ కృష్ణతేజ విశ్రాంతి భవనం మీదుగా శిలాతోరణం సర్కిల్ వరకు వ్యాపించింది. వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 6 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

గురువారం హుండీ ఆదాయం: రూ.4.18 కోట్లు

శుక్రవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 69,482

తలనీలాలు సమర్పించినవారు: 28,234



జిల్లా సహకార కేంద్ర బ్యాంకు

డీసీసీబీలో ప్రక్షాళన

- గత పాలకవర్గం హయాంలో జరిగిన అక్రమాలపై చర్యలు
- 11మంది ఉద్యోగుల సస్పెన్షన్.... 30మందిపై శాఖాపరమైన చర్యలు
- ముగ్గురు సర్వీసు నుంచి తొలగింపు.. నలుగురు రిటైర్డు ఉద్యోగులపైనా చర్యలు



మాజీ సీఈవో మనోహర గౌడ్

చిత్తూరు కలెక్టరేట్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ఐదేళ్ల పాలనలో గాడితప్పిన జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ)లో ప్రక్షాళన మొదలైంది.అప్పట్లో పాలకవర్గం నిబంధనలకు పాతరేయడంతో డీసీసీబీ అక్రమాలకు కేంద్రంగా మారింది. ఆర్థిక అవకతవకలపై అప్పట్లో తీవ్ర విమర్శలు వచ్చినా ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక డీఆర్వో నేతృత్వంలో జరిగిన విచారణలో అప్పటి పాలకవర్గం సహకార రంగానికి చేసిన అపకారం తేటతెల్లమైంది.ఇందుకు బాధ్యులుగా భావించి తొలివిడతగా 48మంది బ్యాంకు ఉద్యోగులపై వేటు పడింది.అక్రమాలకు బాధ్యులైన పాలకవర్గ సభ్యులపై మలివిడతలో చర్యలు తీసుకోనున్నారు.

రూ. 75కోట్లకు మించి ఆర్థిక అవినీతి

వైసీపీ హయాంలో డీసీసీబీకి ఎన్నికలు నిర్వహించకుండానే పర్సన్ ఇన్‌చార్జి కమిటీలతో కథ నడిపించారు. నాటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులతో సెవెన్‌మెన్ కమిటీ డీసీసీబీలో అధికారాలను వెలగబెట్టింది.ఐదేళ్లపాటు బ్యాంకు చైర్‌పర్సన్‌గా రెడ్డెమ్మ కొనసాగారు.ఆమెతోపాటు డైరక్టర్లు, బ్యాంకు ఉద్యోగులు, వైసీపీ నేతలు కలసిపోయి పెద్దఎత్తున అవినీతి అక్రమాలకు తెరతీశారు.ఉద్యోగ నియామకాల్లో డబ్బులు వసూలు చేయడం,అవసరం వున్నా లేకపోయినా వాహనాల కొనుగోళ్లు జరపడం, భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం,బినామీ పేర్లతో కోట్లాది రూపాయలను రుణాలుగా తీసుకుని చెల్లించక పోవడం వీటిలో కొన్ని. దాదాపు రూ.75 కోట్లకు పైగా డీసీసీబీలో అవినీతి అక్రమాలు జరిగాయని అంచనా.ఈ విషయాలపై ఆంధ్రజ్యోతి అప్పట్లోనే పలు కథనాలు ప్రచురించిన విషయం తెలిసిందే.ప్రస్తుత ప్రభుత్వ ఆదేశాలతో కలెక్టర్ సుమిత్‌కుమార్ ఈ వ్యవహారంపై డీఆర్వో మోహన్‌కుమార్‌తో విచారణ జరిపించారు. సహకార చట్టం 51వ సెక్షన్ ప్రకారం జరిగిన విచారణలో అక్రమాల గుట్టును తేల్చారు. ఈ అవినీతి పర్వంపై తదుపరి విచారణకు జిల్లా సహకార బ్యాంకు ప్రత్యేక సర్వసభ్య సమావేశం శుక్రవారం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.ఈ నేపథ్యంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల మేరకు డీసీసీ బ్యాంకు అధికారులకు తగుచర్యలు వెంటనే చేపట్టాలని శనివారం డీసీవో లక్ష్మి సూచించారు. దీంతో బ్యాంకు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. శనివారం సెలవు రోజైనా బాధ్యులందరిపై చర్యలు తీసుకుంటూ నోటీసులు జారీ చేశారు.అక్రమాలకు బాధ్యులైన పాలకవర్గ సభ్యులపై, వైసీపీ ముఖ్యులపై త్వరలో చర్యలు తీసుకోనున్నారు.

11 మంది సస్పెన్షన్... 30 మందిపై శాఖాపరమైన చర్యలు

డీసీసీ బ్యాంకు అవకతవకలకు సంబంధించి ఉన్నతాధికారుల నుంచి కిందిస్థాయి సిబ్బంది దాకా 30మందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ శనివారం రాత్రి వారందరికీ నోటీసులు జారీచేశారు. మరో 11 మందిపై సస్పెన్షన్ వేటు వేశారు.అప్పటి బ్యాంకు సీఈవో, ప్రస్తుతం జీఎంగా వ్యవహరిస్తున్న ఇ. మనోహర్ గౌడ్, ఏజీఎం టి. చంద్రకళ, చీఫ్ మేనేజర్లు జె. సందీప్, కె. నవీన్ కుమార్, కె. త్యాగరాజు, మేనేజర్లు కె. వెంకటేష్ బాబు, ఆర్. పుష్పలత, ఎం. రమేష్, వి. మోహన్‌కుమార్, అసిస్టెంట్ పి. లక్ష్మారెడ్డి, స్టాఫ్ అసిస్టెంట్ మహమ్మద్ యాసీన్ సస్పెండైన వారిలో వున్నారు.

ముగ్గురు సర్వీసు నుంచి తొలగింపు

డీసీసీబీ వ్యవహారాల్లో అవకతవకలకు పాల్పడ్డారన్న ఆరోపణల కారణంగా మరో ఏడుగురిపై చర్యలు చేపట్టారు. ఉద్యోగ నియామకాల్లో జరిగిన అక్రమాలపై బాధితులు ఫిర్యాదు చేసినా గత పాలకవర్గం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.నిబంధనలకు విరుద్ధంగా పర్మినెంట్ అయిన డి. జయప్రకాష్ (స్టాఫ్ అసిస్టెంట్), టి. శ్రీలక్ష్మీప్రసన్న (మేనేజర్), బి. గురునాథం (స్టాఫ్ అసిస్టెంట్)లను తొలగిస్తూ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. బ్యాంకులో గత పాలకవర్గానికి మద్ధతుగా తప్పుడు చర్యలకు పాల్పడిన రిటైర్డ్ అధికారులు ఎస్. ఆషాబీ (ఏజీఎం), వై. యోగీశ్వర్ రెడ్డి (ఏజీఎం), కె. కిరణ్‌కుమార్ రెడ్డి (డీజీఎం), సి. సుబ్రహ్మణ్యం (మేనేజర్)లకు నోటీసులు జారీచేశారు.

అమ్మవారి సేవలో కేంద్ర ఆర్థిక మంత్రి



నిర్మలా సీతారామన్‌కు జ్ఞాపిక అందజేస్తున్న బీజేపీ నేతలు

తిరుచానూరు, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): తిరుచానూరు పద్మావతీ అమ్మవారిని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం దర్శించుకున్నారు. ఆలయం వద్ద జేఈవో వీరబ్రహ్మం, టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. మొదట ధ్వజస్తంభానికి నమస్కరించి, తర్వాత సన్నిధిలోని అమ్మవారి మూలమూర్తిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల బీజేపీ నేతలు ఆమెకు రాములవారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీందర్‌నాథ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు. సాయంత్రం హైకోర్టు అడ్వకేట్ జనరల్ దొమ్మలపాటి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు.

ఎస్పీగా సుబ్బరాయుడు

● ప్రకాశం జిల్లాకు హర్షవర్ధనరాజు



హర్షవర్ధనరాజు



సుబ్బరాయుడు

తిరుపతి(నేరవిభాగం), సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): జిల్లా ఎస్పీగా సుబ్బరాయుడిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ ఎస్పీగా పనిచేస్తున్న హర్షవర్ధనరాజును ప్రకాశం జిల్లాకు బదిలీ చేసింది. సుబ్బరాయుడు ఆదివారం బాధ్యతలు స్వీకరించనున్నారు. గత ఏడాది మే 14న జిల్లా ఎస్పీగా హర్షవర్ధ రాజు బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల కౌంటింగ్ అనంతరం ఘర్షణలు, విద్వేషాలు చోటుచేసుకోకుండా గట్టి చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కడప జిల్లాలో నెలకొన్న ఘటనలు, శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని ఆయన్ను అక్కడికి బదిలీ చేసింది. తెలంగాణా క్యాడర్‌లో ఉన్న సుబ్బరాయుడిని ఏపీకి రప్పించి తిరుపతి జిల్లాకు ఎస్పీగా నియమించింది. ఆయన గత ఏడాది జూలై 15న బాధ్యతలు స్వీకరించారు. దాదాపు ఆరు నెలలు విధులు నిర్వహించారు. ఈ ఏడాది జనవరిలో వైకుంఠ ఏకాదశి దర్శన టికెట్ల జారీ ప్రక్రియలో తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన నేపథ్యంలో ఆయన్ను ఎర్రచందనం టాస్క్‌ఫోర్సు ఇన్‌చార్జిగా బదిలీ చేసింది. తొక్కిసలాట ఘటనపై విచారణ జరిపిన ఏకసభ్య కమిషన్ క్లీన్ చిట్ ఇవ్వడంతో ఆయన్ను జిల్లా ఎస్పీగా ప్రభుత్వం నియమించింది. ఇలా తిరుపతి జిల్లాకు రెండుసార్లు ఎస్పీగా పనిచేసే అవకాశం వారిద్దరికీ దక్కింది.

గంజాయిపై ఉక్కుపాదం

జిల్లాలో పనిచేసిన ఆరు నెలల కాలంలో గంజాయి అక్రమ రవాణాపై సుబ్బరాయుడు ఉక్కుపాదం మోపారు. ఎర్రావారిపాళెంలో బాలికపై అత్యాచారం ఘటనలో 24 గంటలు తిరక్క ముందే నిందితుడిని అరెస్టు చేయించారు. మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా రక్షక్ టీమ్‌లు ఏర్పాటు చేసి విద్యా సంస్థల్లో అవగాహన కల్పించారు.

టెక్ పోలీసుకు ప్రాధాన్యం

జిల్లా పోలీసు శాఖలో టెక్నాలజీకి హర్షవర్ధనరాజు ప్రాధాన్యత ఇచ్చారు. నేరాల కట్టడిలో డ్రోన్లు వినియోగించి సఫలీకృతులయ్యారు. ఆటోలకు డిజిటల్ స్టిక్కర్లు ఏర్పాటు చేయించారు. ట్రాఫిక్ నియంత్రణలో డ్రోన్లు వినియోగించి విజయవంతమయ్యారు. తిరుపతి, జీవకోన, మంగళంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి రౌడీలపై ఉక్కుపాదం మోపారు. జీవకోనలో అవుట్ పోస్టు పోలీసు స్టేషన్ ఏర్పాటు చేశారు. అన్ని కూడళ్లలో ట్రాఫిక్ అవుట్ పోస్టులు ఏర్పాటు చేసి, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ఏర్పాటు చేశారు.



డ్రైవర్లనుద్దేశించి మాట్లాడుతున్న ప్రాంతీయ రవాణా శాఖాధికారి మురళీమోహన్

ప్రతినిధులతో మర్యాదగా మెలగాలి

తిరుపతి(కలెక్టరేట్), సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): జాతీయ మహిళా సాధికారత సదస్సుకు వచ్చే ప్రజాప్రతినిధులతో మర్యాదపూర్వకంగా మెలగాలని డ్రైవర్లకు ప్రాంతీయ రవాణా శాఖాధికారి మురళీమోహన్ దిశానిర్దేశం చేశారు. వివిధ రాష్ట్రాల నుంచి రానున్న మహిళా ప్రతినిధుల సౌకర్యార్థం 22 వాహనాలను ఏర్పాటు చేశారు. శనివారం వాహన డ్రైవర్లతో కలెక్టరేట్ వద్ద ఆర్టీవో సమావేశమయ్యారు. మహిళా ప్రతినిధుల ప్రతిష్టకు భంగం వాటిల్లకుండా చూడాలని ఆదేశించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. మోటారు వాహనాల తనిఖీ అధికారిణి అతికానాజ్ పాల్గొన్నారు.

రేపు జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక

తిరుపతి(క్రీడలు), సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు ఈనెల 15న నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక ఎస్వీయూ స్టేడియం వేదికగా జరుగనున్న ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 20 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలని, బాలుర బరువు 75కిలోల లోపు, బాలికల బరువు 65కిలోల లోపు ఉండాలని వెల్లడించారు. మరిన్ని వివరాలకు 9440078979, 7993014997, 7032467395లను సంప్రదించాలని కోరారు.

క్రీడాభివృద్ధికి దాతలు ముందుకురావాలి



భూమిపూజలో నరసింహయాదవ్, రవినాయుడు

తిరుపతి(క్రీడలు), సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): క్రీడాభివృద్ధి, సదుపాయాల కల్పనకు పీ3, పీ4 విధానం ద్వారా దాతలు ముందుకురావాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు కోరారు. స్థానిక శ్రీనివాస క్రీడా సముదాయంలో ఇండోర్ బాక్సింగ్ హాల్ నిర్మించేందుకు శనివారం ఉదయం భూమిపూజ నిర్వహించారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి.నరసింహయాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఇండోర్ బాక్సింగ్‌హాల్ ఏర్పాటుకు తిరుపతి జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ముందుకురావడం హర్షణీయమన్నారు. పనులు త్వరగా ప్రారంభించి, నవంబరు 14న చిల్డ్రన్స్‌డే సందర్భంగా ప్రారంభించడానికి సిద్ధం చేసుకోవాలని రవినాయుడు దాతలను కోరారు. జేసీఐ ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డీవో శశిధర్, శాప్ కోచ్‌లు, జేసీఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపిస్టులను డాక్టర్లు కాదనడం సరికాదు

తిరుపతి(కల్చరల్), సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఫిజియోథెరపిస్టులు డాక్టర్లు కాదంటూ హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ ఇచ్చిన ఉత్తర్వులు చట్టవిరుద్ధమని ఫిజియోథెరపిస్టుల ఇండియన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కిషోర్‌కుమార్ పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ ఉత్తర్వులపై వచ్చిన నిరసనలతో సదరు అధికారి ఆ ఉత్తర్వును ఉపసంహరించుకున్నారన్నారు.

తిరుమలలో ప్రతి అంగుళాన్ని మానిటర్ చేయాలి

● అధికారులను ఆదేశించిన ఈవో అనిల్‌కుమార్ సింఘాల్



తిరుమల, సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి): తిరుమలలోని పలు ప్రాంతాల్లో టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సీసీ కెమెరాల పనితీరును వీడియోవాల్ ద్వారా వీక్షించారు. తిరుమలలోని ప్రతి అంగుళాన్ని మానిటర్ చేయగల విధంగా సిబ్బందిని నియమించి కమాండ్ కంట్రోల్ సెంటర్ సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. ఎల్ అండ్ టీ సిబ్బందితో కూడా ఈవో టెక్నాలజీ వినియోగంపై చర్చించారు. అనంతరం పీఏసీలోని లగేజీ కౌంటర్‌ను పరిశీలించి కొందరు భక్తులతో మాట్లాడారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్2కు చేరుకుని భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం, మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతాలకు చెందిన శ్రీవారి సేవకులతో మాట్లాడారు. శ్రీవారి సేవకులకు మరింత నాణ్యమైన శిక్షణ ఇచ్చి తద్వారా భక్తులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సీవీఆర్వో రవికి సూచించారు. ఈ తనిఖీల్లో ఈవోతో పాటు సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో సోమన్నారాయణ, వీఎస్వోలు రామ్‌కుమార్, సురేంద్ర, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్ పాల్గొన్నారు.

వినూత్న ఆలోచనలే ఆవిష్కరణలకు పెట్టుబడి

● డీఆర్‌డీవో మాజీ చైర్మన్ డాక్టర్ సతీష్‌రెడ్డి



విద్యార్థులతో డాక్టర్ సతీష్‌రెడ్డి

తిరుపతి రూరల్, సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి): సరికొత్త ఆలోచనలే గొప్ప ఆవిష్కరణలకు పెట్టుబడిగా నిలుస్తాయని డీఆర్‌డీవో మాజీ చైర్మన్ డాక్టర్ జి.సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు వైవిధ్య ఆలోచనలతో ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కరకంబాడీరోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం విద్యార్థులకు ఇన్‌స్పైరింగ్ మైండ్స్ ఇంటరాక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. మనదేశంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. ఇంక్యుబేషన్ కేంద్రాలు అందుబాటులో రావడంతో పరిశోధకులసంఖ్య బాగా పెరిగిందన్నారు. ఏపీలో టాటాసంస్థతో కలసి ఇంక్యుబేషన్ రీసెర్చ్ కేంద్రాల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు సారథ్యంలో కృషి జరుగుతోందన్నారు. రక్షణ రంగంలో స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన ఆయుధాలను ఎగుమతిచేస్తున్నామన్నారు. కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ మన్నెం రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్నెం అరవింద్‌కుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వాసు పాల్గొన్నారు.

తిరుపతి-అనకాపల్లి, విశాఖపట్నం మధ్య ప్రత్యేక రైళ్లు

తిరుపతి(సెంట్రల్), సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో నెలకొన్న రద్దీని దృష్టిలో ఉంచుకొని తిరుపతి-అనకాపల్లి, విశాఖపట్నం మధ్య అక్టోబరులో ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఎ.శ్రీధర్ తెలిపారు. తిరుపతిలో అక్టోబరు 5, 12, 19, 26 తేదీల్లో ఈ ప్రత్యేక రైలు(07481) బయలుదేరి మరుసటి రోజుకు అనకాపల్లి చేరుకుంటుంది. అనకాపల్లిలో ఈ ప్రత్యేక రైలు (07482) అక్టోబరు 6, 13, 20, 27 తేదీల్లో బయలుదేరి మరుసటి రోజు తిరుపతి చేరుకుంటుంది. ● విశాఖపట్నం - తిరుపతి మధ్య ప్రత్యేక రైళ్లు (08583-08684) ఈ నెల 15వ తేదీ నుంచి నవంబరు 25వ తేదీ వరకు రాకపోకలు సాగిస్తాయి. ఈ రైళ్లు విశాఖపట్నంలో ఈ నెల 15వ తేదీ సోమవారం, తిరుపతిలో 16వ తేదీ మంగళవారం బయలుదేరుతాయని సీపీఆర్వో తెలిపారు. తిరుమల ఎక్స్‌ప్రెస్ మార్గంలోనే ఈ ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగిస్తాయని పేర్కొన్నారు.

రేపు శ్రీవారికి పరదాల సమర్పణ



బ్రహ్మోత్సవాలకు మణి సిద్ధం చేసిన పరదాలు

తిరుపతి(ఆటోనగర్), సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామికి సోమవారం పరదాలు సమర్పిస్తామని తిరుపతికి చెందిన వాసు టైలర్స్ అధినేత మేకల సుబ్రమణ్యం(మణి) తెలిపారు. శ్రీవారి ఆలయంలో రోజువారీగా ప్రత్యేక కైంకర్యాలు జరిగే సమయంలో ఈ తెరలను(పరదాలు) వేస్తారని చెప్పారు. తిరుమలలో జరిగే ఉగాది ఆస్థానం, ఆణివార ఆస్థానం, సాలకట్ల బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల్లో మూడు పరదాల చొప్పున 27 సంవత్సరాలుగా అందిస్తున్నట్లు చెప్పారు. రానున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని పరదాలను అందిస్తామన్నారు.

పరిశ్రమల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

● పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి యువరాజ్



వర్చువల్‌గా మాట్లాడుతున్న పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్ - హాజరైన పారిశ్రామికవేత్తలు



తిరుపతి అర్బన్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మార్కెట్‌తో పోటీపడాలంటే ఉత్పత్తులు తయారుచేయడమే కాకుండా పరిశ్రమలు నైతిక విలువలు పాటించాలని, నాణ్యతా ప్రమాణాలను నిలబెట్టుకోవాలని పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్ అన్నారు. శనివారం ఉదయం స్థానిక కెన్సెస్ హోటల్లో ఏర్పాటుచేసిన సులభతర వాణిజ్య అవగాహన ప్రాంతీయ సదస్సుకు పరిశ్రమల శాఖ జీఎం చంద్రశేఖర్, కలెక్టర్ వెంకటేశ్వర్ హాజరుకాగా వర్చువల్‌గా యువరాజ్ పరిశ్రమల యజమానులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు, ప్రభుత్వం కలసి ముందుకు వెళితేనే ప్రపంచ స్థాయిలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ముందు వరుసలో ఉంటామని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో రాష్ట్రం సింగిల్ విండో సిస్టమ్, మీ సేవా కేంద్రాలు, గ్యారెంటీ యాక్ట్ వంటి కార్యాచరణ చేపట్టిందన్నారు. చిన్నస్థాయి వ్యాపారాలు ఏ అనుమతి లేకుండా వెంటనే ప్రారంభించేలా జాబితా తయారు చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలకు సంబంధించిన ప్రతినిధుల సమస్యలు, అభ్యర్థనలు సేకరించి ఆన్‌లైన్‌లో ఉంచాలన్నారు. తిరుపతి-నాయుడుపేట జాతీయ రహదారి, గూడూరు-రేణిగుంట రైల్వే ట్రిప్లింగ్, కృష్ణపట్నం పోర్టులు, తిరుపతి ఎయిర్‌పోర్ట్ లభ్యతతో ఈ ప్రాంత తూర్పుతీరంలో పెట్టుబడులకు అత్యంత అనుకూలంగా ఉందన్నారు. వచ్చే 10-15 ఏళ్లలో త్రిభుజ ప్రాంతం(నెల్లూరు-తిరుపతి-చెన్నై)అగ్రశ్రేణి పారిశ్రామిక కేంద్రంగా అవతరించనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ జెడ్‌ఎం విజయ్‌భరత్‌రెడ్డి, పరిశ్రమశాఖ డీడీ మురళి పాల్గొన్నారు.



అంగన్‌వాడీ సిబ్బందికి బాలికను అప్పగిస్తున్న గ్రామస్తులు

గ్రామస్తుల ఔదార్యం

● మతిస్థిమితం లేని బాలికకు ఆసరాగా నిలిచి..

పాకాల, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మతిస్థిమితం లేని బాలికను గ్రామస్తులు అక్కున చేర్చుకున్నారు. అంగన్‌వాడీ సిబ్బందికి అప్పగించారు. కుందేటివారిపల్లె సమీపంలోని సామిరెడ్డిపల్లె చెత్తసంపద తయారీ కేంద్రం పరిసరాలలో శనివారం సాయంత్రం 15ఏళ్ల మతిస్థిమితం లేని బాలిక అటూ ఇటూ తిరుగుతోంది. అక్కడికి సమీపంలో వ్యవసాయ పనులు చేస్తున్న కుందేటిపల్లెకు చెందిన చెంగల్రాయనాయుడు గమనించాడు. బండిపై కొంతదూరం తీసుకువచ్చాక ఎక్కడికి వెళ్లాలో చెప్పకపోవడంతో మళ్లీ బాలికను అక్కడే వదిలేశాడు. గ్రామంలో సోంపల్లి ఉమాపతినాయుడు, పాల చిన్న, రామచంద్రయాదవ్‌లకు ఈ విషయం చెప్పాడు. దీంతో నలుగురూ కలిసి వెళ్లి చూస్తే బాలిక ఏడుస్తూ కనిపించింది. డాడీ ఇక్కడ వదిలాడని.. అమ్మ డ్వాక్రా డబ్బులు కట్టడానికి వెళ్లిందని పొంతన లేని మాటలు చెబుతోంది. దీంతో వారు గ్రామానికి తీసుకువచ్చారు. ఓదార్చి భోజనం పెట్టారు. సముదాయించి వివరాలు అడగడంతో పేరు చిన్నూ అని, తండ్రి రామచంద్రనాయుడు, తల్లి నాగమణి అని, ఊరు చంద్రగిరి అని చెబుతోంది. పోలీసుల సూచన మేరకు వారు ఐసీడీఎస్‌కు చెందిన సుజాతకు విషయం చెప్పారు. బాలికను రేణిగుంట అభయక్షేత్రానికి అప్పగించాలని ఆమె సలహా ఇచ్చి ఊరుకుంది. దీంతో గ్రామస్తులు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని భావిస్తున్న తరుణంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కిరణ్మయి స్పందించింది. జయదేవపురం అంగన్‌వాడీ సిబ్బందిని కుందేటివారిపల్లెకు పంపింది. వారు బాలికను సంరక్షణకు తీసుకెళ్లారు.

ఎంత చెప్పినా మారరా..!

- రేణిగుంట సంతలో రోడ్డుపైనే దుకాణాలు
- ట్రాఫిక్ జామ్‌తో వాహనదారుల అవస్థలు



సంతలో రోడ్డుపై పెట్టిన దుకాణాలు

రేణిగుంట సెప్టెంబర్ 13 (ఆంధ్రజ్యోతి): సంతలో రోడ్డుపై దుకాణాలు ఏర్పాటు చేయరాదని ఎంత హెచ్చరించినా వ్యాపారులు వినడంలేదు. దీంతో రైల్వే గేటు వేసిన సమయంలో ట్రాఫిక్ స్తంభించిపోతుంది. శనివారం ఉదయం పూట మాత్రం పోలీసులు గస్తీ ఉండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా రోడ్డుకు రెండు పక్కల దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. పోలీసులు వెళ్లిపోయిన వెంటనే కూరగాయలను ఇతర వస్తువులను రోడ్డు అంచున పెట్టిన దుకాణాల్ని రోడ్డు మధ్యలో ఏర్పాటు చేశారు. వాహనదారులు సంతదాటేందుకు కనీసం అరగంట సేపు అవస్థలు పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి, గాజుల మండ్యం, అర్బన్ పోలీసులు సమన్వయం చేసుకొని రైల్వే గేటుకు రెండు పక్కల ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వాహన దారులు కోరుతున్నారు. ఈ విషయంపై డీఎస్పీ శ్రీనివాసరావుని వివరణ కోరగా సంత రెండు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉందన్నారు. పంచాయతీ కార్యదర్శి, రెండు పోలీస్ స్టేషన్ అధికారులతో చర్చించి సంతలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే వారపు సంత కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేస్తామని అన్నారు.



ఓ వైపు స్తంభించిపోయిన ట్రాఫిక్

జగన్ జీవితమే అబద్ధాలమయం: టీడీపీ



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): పూటకో మాట... రోజుకో నాటకం వేస్తున్న జగన్ జీవితం మొత్తం అబద్ధాల మయమని టీడీపీ రాష్ట్ర బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్‌రావు అన్నారు. శనివారం టీడీపీ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాటాడారు. ఎన్నికలకు ముందు ఒక మాట, ఎన్నికల తరువాత మరోమాట మాట్లాడే జగన్ మాటలకు స్థిరత్వం లేదన్నారు. నాడు అమరావతి పరిరక్షణ ఉద్యమాన్ని రాక్షసంగా అణిచివేయాలని చూడడాన్ని అందరూ చూశార న్నారు. మళ్లీ ఇపుడు జేటర్న్ తీసుకోవడం వెనుక పెద్దకుట్ర దాగి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధి కార పగ్గాలు చేపట్టిన తరువాత సంవత్సర కాలంలో అమరావతిలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. అమరావతి నిర్మాణానికి నిధులు రాకుండా ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఇతర ప్రపంచ దేశాలకు తప్పుడు సమాచారం పంపించి అమరావతిని చిదిమేయాలని చూశారన్నారు. ఇపుడు అమరావతి పట్ల సానుకూలంగా మాట్లాడటం చూస్తుంటే నయా వంచనకు దారి తీసినట్లు తెలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల రవి, టీడీపీ నాయకులు భీమాల భాస్కర్ ముదిరాజ్, మునిరాజాయాదవ్, వజ్రం కిషోర్, డీవీ నారాయణ, కోట చంద్రశేఖర్, మణి, సులేమాన్ పాల్గొన్నారు.

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఘనస్వాగతం



రేణిగుంట, సెప్టెంబర్ 13 (ఆంధ్రజ్యోతి): జాతీయ మహిళా సాధికారత సదస్సుకు హాజరయ్యేందుకు తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్న లోక్ సభ స్పీకర్ ఓంబిర్లాకు ఘన స్వాగతం లభించింది. శనివారం రాత్రి రాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, కలెక్టర్ వెంకటేశ్వర్, చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, తిరుపతి, వరంగల్ పార్లమెంటు సభ్యులు గురుమూర్తి, కడియం కావ్య, టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాష్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్‌రెడ్డి, లైజన్ అధికారులు డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్, ప్రజాప్రతినిధులు తదితరులు ఆయనకు స్వాగతం పలికారు.

స్పీకర్ అయ్యన్నపాత్రుడికి సాదర స్వాగతం



రేణిగుంట సెప్టెంబర్ 13 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకి తిరుపతి విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. జాతీయ మహిళా సాధికారత సదస్సులో పాల్గొనడానికి ఆయన శనివారం మధ్యాహ్నం విజయవాడ నుంచి ఇండిగో విమానంలో తిరుపతి విమానాశ్రయం చేరుకున్నారు. ఆయనకు శాప్ చైర్మన్ రవినాయుడు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, తుడా చైర్మన్ దివాకర్‌రెడ్డి, తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్ మహేష్‌యాదవ్, మీడియా కో-ఆర్డినేటర్ శ్రీధర్ వర్మ తదితర నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గాన తిరుపతికి వెళ్లారు.

నేడు మాధవమాలను సందర్శించనున్న పీసీసీఎఫ్ ప్రభుత్వ సలహాదారు

ఏర్పేడు, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఏర్పేడు మండలంలోని మాధవమాల కొయ్యబొమ్మల తయారీ సంస్థగా గుర్తింపు పొందింది. ఈ గ్రామంలో బాలాజీ వుడ్ కార్వింగ్ సొసైటీని స్థాపించి సుమారు 785 మంది కొయ్యబొమ్మలను తయారు చేస్తున్నారు. ఈ గ్రామాన్ని పీసీసీఎఫ్ ప్రభుత్వ సలహాదారు(ఫారెస్టు డెవలప్‌మెంట్ యాక్టివిటీస్) మల్లికార్జున్‌రావు సందర్శించనున్నారు. ఆదివారం ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు ఆయన మాధవమాలలోని బాలాజీ వుడ్ కార్వింగ్ సొసైటీలో పనిచేస్తున్న కొయ్య బొమ్మల తయారీ కళాకారులతో మాట్లాడుతారు. కొయ్యబొమ్మల తయారీ విధానం, ఎగుమతి చేయడం తదితర వివరాలు తెలుసుకోనున్నారు.

ముక్కంటి సేవలో ప్రముఖులు



ఆలయం వద్ద కర్ణాటక హైకోర్టు జడ్జి జస్టిస్ బసవరాజ్

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని శనివారం పలువురు ప్రముఖులు వేర్వేరు సమయాల్లో దర్శించుకున్నారు. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బసవరాజ్, మధ్యప్రదేశ్ ఎంపీ మాయ నోరోలియా కుటుంబ సమేతంగా దర్శించుకున్న వారిలో ఉన్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

వైభవంగా ప్రసన్న వెంకటేశ్వరుడి కల్యాణం



ప్రత్యేక అలంకారంలో శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి మండలం తొండమానుపురంలో కొలువైన శ్రీదేవి, భూదేవిసమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ముందుగా స్వామి అమ్మ వార్లకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం వేదపండితులు కల్యాణోత్సవం జరిపించారు. భక్తులు పెద్దసంఖ్యలో మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, ఇన్‌స్పెక్టర్ సుధీర్, ప్రధాన అర్చకులు రమణస్వామి పాల్గొన్నారు. కాగా భక్తులకు ఎస్వీయే ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకురాలు రాధ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

అవార్డు గ్రహీతలకు ఆత్మీయ సన్మానం



శ్రీకాళహస్తి, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు స్వీకరించిన సుబ్రహ్మణ్యంశర్మ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు రుద్రయ్య, సుబ్బరామయ్యలకు శనివారం పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సన్మానం చేశారు. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, బొక్కిసంపాలెం ప్రధానోపాధ్యాయులు రూపేష్, ఉపాధ్యాయులు లింకన్, తిలక్, స్టాలిన్, రుక్మానంరెడ్డి, మురళి, భానుప్రసాద్, గుణశేఖర్, జయశ్రీ, పద్మ, మంజుల, సరిత, పద్మజ, మంజుభార్గవి, సరస్వతి పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 308 కేసుల పరిష్కారం



సత్యవేడు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సత్యవేడు జూనియర్ సివిల్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 308 కేసులను పరిష్కరించి నట్లు న్యాయమూర్తి వెంకటనాగరాజు తెలిపారు. క్రిమినల్ కేసులు 65, సివిల్ 4, పీఎల్‌పీ (బ్యాంకు) 23, కేసులను పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ఈ కేసులకు సంబంధించి రూ.32,08,262లు రికవరీ చేసినట్లు వివరించారు. జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ కోర్టుకు సంబంధించి 216 అడ్మిషన్ కేసులను పరిష్కరించినట్లు న్యాయమూర్తి తెలిపారు. అడ్మిషన్ కేసులకు సంబంధించి రూ.2 లక్షల 97వేలు రికవరీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం సక్సెస్



పార్టీలో చేరిన వారితో శంకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే హేమలత

నారాయణవనం, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విజయం సాధించిందని సత్యవేడు టీడీపీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి పేర్కొ న్నారు. శనివారం మండల పరిధిలోని వెత్తలతడుకులో సుమారు 50 మంది వైసీపీ కార్యకర్తలు శంకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే హేమలత ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షులు గిరిబాబు పాల్గొన్నారు.

సీఐటీయూ ప్రాంతీయ కమిటీ ఎన్నిక

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): సీఐటీయూ శ్రీకాళహస్తి ప్రాంతీయ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో శ్రీకాళహస్తి, తొట్టంబేడు, శ్రీకాళహస్తి మండలాల సీఐటీయూ సంయుక్త మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొప్పల గురునాథం, ప్రధాన కార్యదర్శిగా పెనగడం గురవయ్య, కోశాధికారిగా రేవతితో పాటు మరో 15మందిని సభ్యులుగా ఎన్నికయ్యారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బాలసుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించండి

ఏర్పేడు, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): పాపానాయుడుపేట అభివృద్ధికి కృషి చేయాలని స్థానిక టీడీపీ నాయకులు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డిని శనివారం ఆయన స్వగృహంలో కలిసి విన్నవించారు. పాపానాయుడుపేటలో మురుగుకాలువలు నిర్మించాలని, ధర్మరాజుల స్వామి ఆలయ ఉత్సవాలకు సహకరించాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. టీడీపీ సీనియర్ నాయకులు కృష్ణప్ప మొదలియార్, మురగప్ప, రోశయ్య, అర్జున్‌బాబు, రంగయ్య, జాఫర్, సీతాపతి ఆచారి పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా దశరథాచారి



శ్రీకాళహస్తి: రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా గుమ్మడి దశరథాచారి నియమితు లయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామ న్నారు. సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్‌కు, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డికి సత్కారం



శ్రీకాళహస్తి, సెప్టెంబరు 13 (ఆంధ్ర జ్యోతి): శ్రీకాళహస్తి మండలం ఊరందూరులో శనివారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డిని టౌన్ బ్యాంకు నూతన చైర్మన్ షేక్ ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీవో ధనంజయులు, కమిటీ సభ్యులు మురళి, బాబురెడ్డి, ఆర్ముగం, దొరబాబు, అనిల్‌కుమార్, రాంబాబు, గోవర్ధన్, కవిత పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌గా నందకిశోర్ బాధ్యతల స్వీకరణ



నూతన పాలకవర్గ సభ్యులకు సన్మానం

వరదయ్యపాళెం, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కడూరు పీఏసీఎస్ చైర్మన్‌గా నందకిశోర్ రెడ్డి, డైరెక్టర్లుగా సురేష్, రవిరెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. పీఏసీఎస్ సీఈవో సంపత్ నూతన కమిటీ పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ నందకిశోర్ రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం అభివృద్ధికి, రైతులకు పంట రుణాలు, ఇతర ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయశంకర్‌రెడ్డి, పవన్, ముస్తక్, అర్జున్, డీవీఎంసీ మెంబర్ గుత్తి త్యాగరాజు పాల్గొన్నారు.

వేదోక్తంగా శనీశ్వరస్వామికి తైలాభిషేకం

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొలువైన శనీశ్వరస్వామికి శనివారం వేదోక్తంగా తైలాభిషేకం నిర్వహిం చారు. అనంతరం స్వామివారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించు కున్నారు.

తాగునీటి వృథాను అరికట్టండి



కేవీబీపురం, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బక్కపోతుల గుంటలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యుత్ బోరు నుంచి తాగునీరు 24గంటలు ప్రవహిస్తూనే ఉంది. ఈ మోటారుకు స్విచ్ ఏర్పాటు చేయలేదు. 24గంటలు విద్యుత్ సరఫరా జరుగుతుండటంతో రోజంతా నీరు వృథాగానే పోతోంది. పక్కనే పశువుల దాహార్తి నిమిత్తం ఇటీవల ప్రభుత్వం నీటితొట్టెలను ఏర్పాటు చేసింది. అవికూడా నిండి నిత్యం పొంగుతూనే ఉన్నాయి. అధికారులు స్పందించి తాగునీటి వృథాను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నాయకులకు సన్మానం



శంకర్‌రెడ్డిని సన్మానిస్తున్న సింగిల్ విండో నాయకులు తదితరులు

కేవీబీపురం, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మం డలంలోని ప్రకాష్ నాయుడుకు సింగిల్ విండో చైర్మన్ పదవి రావడంతో శనివారం ఆయన పలువురు నాయకులతో కలిసి తిరుపతిలో సత్యవేడు నియోజకవర్గ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డిని, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నర సింహయాదవ్‌ను పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

పుత్తూరు వార్తలు

వైభవంగా శ్రీవారి గ్రామోత్సవం



వడమాలపేట, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): అప్పలాయ గుంటలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీవారి గ్రామోత్సవం, ఊం జల సేవ వైభవంగా నిర్వహించారు. ఉదయం వేకువ జామున సుప్రభాత సేవతో స్వామి వారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. సాయంత్రం ఉభయ నాంచారులతో స్వామివారిని సర్వాభరణాలు, పూలమాలలతో ఊయలలో అలంకరించి వేదమంత్రాలు, భక్తుల గోవింద నామ స్మరణల నడుమ ఊంజల సేవ జరిపించారు. అనంతరం సర్వాలంకార భూషితుడైన పద్మావతీ ఆండాల్ సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని మేళతాలాలు, మంగళ వాయిద్యాలు నడుమ మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులు నారికేళ, కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకొన్నారు. ఆలయానికి చేరుకొన్న స్వామివారికి మంగళహారతలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ బాలాజీ పాల్గొన్నారు.

15 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

పుత్తూరు అర్బన్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఈ నెల 15 నుంచి 18 వరకు మండలస్థాయి క్రీడా పోటీలు పుత్తూరు ఎస్ఆర్ఎస్ క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు ఎంఈవో-1 తిరుమల రాజు, ఎంఈవో -2 బాలసుబ్రమణ్యం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్, ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, యోగ, చెస్, బ్యాడ్మింటన్ క్రీడాంశాల్లో అండర్ -14, అండర్ -17 బాలబాలికలకు పోటీలు జరుగుతాయన్నారు.

రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

పుత్తూరు అర్బన్, సెప్టెంబర్ 13(ఆంధ్రజ్యోతి): పుత్తూరు వేపగుంట రైల్వే స్టేషన్‌లో రైలు నుంచి జారి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన శనివారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల కథనం మేరకు.. వేపగుంట ఆర్ఎస్ ప్లాట్‌ఫాం నెంబర్ 3 వద్ద కదులుతున్న రైలు నుంచి ఓ వ్యక్తి పడిపోయాడు. తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే ఎస్ఐ ధర్మేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టూరిజం డైరెక్టర్‌గా మునిరత్నం



వడమాలపేట, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పత్తిపుత్తూరుకు చెందిన సీనియర్ టీడీపీ నాయకులు సీగే. మునిరత్నంను ఏపీ టూరిజం డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే భానుప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. టూరిజం శాఖ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలియజేశారు.

మారిషస్ ప్రధాని రాకతో పకడ్బందీ ఏర్పాట్లు



విమానాశ్రయంలో అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్

రేణిగుంట సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర తిరుపతి జిల్లా పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులకు సూచించారు. ఆయన రాక సందర్భంగా ముందస్తు భద్రతా ఏర్పాట్లను జేసీ శుభం బన్సాల్‌తో కలిసి పరిశీలించారు. శనివారం విమానాశ్రయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. మారిషస్ ప్రధాని ఈనెల15 తిరుపతి విమానాశ్రయం చేరుకుని అక్కడి నుంచి రోడ్డు మార్గాన తిరుపతిలోని రామాపురంలో ఉన్న బ్రహ్మరిషి ఆశ్రమాన్ని సందర్శిస్తారని చెప్పారు. అనంతరం రోడ్డు మార్గాన తిరుమలకు చేరుకుంటార న్నారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం తిరిగి విమానాశ్రయం చేరుకొని తిరుగు ప్రయాణం కానున్నారని వెల్లడించారు. వైద్య ఆరోగ్య శాఖ, అంబులెన్స్, స్పెషలిస్ట్ డాక్టర్లు, సేఫ్ రూమ్, అమర, నారాయణాద్రి ఆస్పత్రుల వైద్య సిబ్బంది వారికి కేటాయించిన ప్రదే శాలలో విధులు జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్య క్రమంలో శ్రీకాళహస్తి, తిరుపతి ఆర్డీవోలు భానుప్రకాష్‌రెడ్డి, రామ్మోహన్, బ్రహ్మ రిషి ఆశ్రమం అధికారులు, జిల్లా అధికారులు, విమానాశ్రయ అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి

సత్యవేడు



మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాసనాయక్

లోక్ అదాలత్ తీర్పు అంతిమం

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): రాజీ మార్గంలో లోక్ అదాలత్‌లో పొందే తీర్పు అంతిమమని శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ అన్నారు. పట్టణంలోని న్యాయస్థాన ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ జరిగింది. మొత్తం 245కేసులకు గాను రూ.88,47,261 నగదు సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి, జూనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్, ప్రభుత్వ శాఖల అధికారులు, న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

టిప్పర్, ఎక్స్‌కవేటర్ సీజ్

రేణిగుంట సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): తూకివాకం పంచాయతీ పరిధిలోని సూరప్పకశం -తుడా రోడ్డులో ప్రైవేటు భూముల్లో అక్రమంగా తవ్విన ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను, ఎక్స్‌కవేటర్‌ను గాజులమండ్యం పోలీసులు శనివారం సీజ్ చేశారు.

ముక్కంటి సేవలో కాళీవన ఆశ్రమ పీఠాధిపతి

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం గుంటూరు జిల్లా నంబూరులోని కాళీవన ఆశ్రమ పీఠాధిపతి చంద్రకాళీప్రసాద మాతాజీ తన శిష్య బృందంతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేద పండితులు వారికి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

నవరాత్రి ఉత్సవాలకు విచ్చేయండి

ఏర్పేడు, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): గుడిమల్లంలో కొలువైన పరశురామేశ్వరస్వామి ఆలయంలో ప్రతియేటా జరిగే శరన్నవరాత్రి ఉత్సవాలకు ఉభయదారులుగా రావాలని చెన్నై వాసులను ఆలయ ఈవో రామచంద్రారెడ్డి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ మేరకు శనివారం చెన్నైకి వెళ్లి ఉభయదాతలను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ నెల 25 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు ఆలయంలో వైభవంగా దసర ఉత్సవాలు జరుగుతాయని వివరించారు.

మహిళలకు అండగా రాస్



శిక్షణకు విచ్చేసిన మహిళలతో నాగరాజునాయుడు

ఏర్పేడు, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): మహిళల అభివృద్ధికి నిరంతరం రాస్ సంస్థ పనిచేస్తోందని టీడీపీ ఏర్పేడు మండలాధ్యక్షుడు పేరం నాగరాజునాయుడు అన్నారు. చెల్లూరు గ్రామంలో రాస్ మహిళా భారతీయ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాస్ అధికారులు బాలాజీరెడ్డి, ధనంజయ, కృష్ణప్ప మొదలియార్ తదితరులు పాల్గొన్నారు.

అమరరాజాలో లారీ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్యం



రేణిగుంట సెప్టెంబర్ 13 (ఆంధ్రజ్యోతి): అమర రాజా పరిశ్రమలో లారీ డ్రైవర్లకు శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శనివారం కరకంబాడిలోని అమర రాజా పరిశ్రమలో రాజన్న ఫౌండేషన్, అరవింద ఆస్పత్రి ఆధ్వర్యంలో 200 మంది లారీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కళ్ల అద్దాలను ఉచితంగా అందజేశారు. అమర రాజా జనరల్ మేనేజర్ చంద్రబాబు, గ్రూప్ సప్లై చైన్ మేనేజ్మెంట్ ప్రెసిడెంట్ వెంకట్ మాధవ్ మాట్లాడుతూ రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కంపెనీకి వచ్చే లారీ డ్రైవర్ల కోసం ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో అమరరాజా సిబ్బంది సతీష్, అరవింద ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా ఊంజల సేవ



నారాయణవనం, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): నారాయణవనంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం లో శనివారం శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వెంకన్న ఊంజల సేవను వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని, శ్రీదేవి, భూదేవి ఉత్సవర్లను ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ భట్టాచార్య ఊం జల సేవ నిర్వహించారు. భక్తులు అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఆలయాధి కారులు భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయాధికారులు నాగ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.











